# కొయ్య బొమ్మలు

కంచుమర్తి వెంకటేశ్వర రావు

పరిమళకు ఈ సంవత్సరంలో ఎలాగైనా పెళ్ళి చేయాలని నిర్ణయించుకున్నాను. తండ్రిగా మీకు ఈ విషయం చెప్పి మీ నుండి తగిన సమయం అడగడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. చెల్లెలు పెళ్ళి మీ బాధ్యతకూడా. అయితే ఎవరి సంసారాలు వాళ్ళు చూసుకోవడంలో మీ అవసరాలు మీ కుంటాయి. పీకల మీదకు వచ్చేంతర్వాత మిమ్మల్ని అడిగి ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక ముందుగా చెబుతున్నాను. ఆలోచించండి నాలుగైదు రోజుల్లో విజయవాడ వెళ్ళి సంబంధం చూసి వస్తాను. వివరాలు వచ్చి చెబుతాను. కోడలుకు దీవెనలు మనవరాలుకు ముద్దులు."

ఉత్తరం చదివి ఆలోచనలో పడ్డాడు సుందరం

రెండు సంవత్సరాల క్రితం రిటైరయిన తండ్రి కళ్ళ ముందు నిలిచాడు.

రామవయ్య కలెక్టరాఫీసులో పని చేసే నలుగురు కొడుకులను రత్నాల్లా పెంచి చదివించాడు కొడుకులు తర్వాత ఒక అమ్మాయి పరిమళ పరిమళ పుట్టిన రెండు సంవత్సరాలకు భార్య పోయింది తల్లిలేని లోటును కలుగకుండా తనే తల్లి, తండ్రియై పిల్లలను అపురూపంగా చూసుకునేవాడు

పరిమళంటే అన్నదమ్ము లందరికీ ముద్దు

రాఘవయ్య రిటైరయ్యేసరికి కొడుకులు పిల్లా పాపలతో సంసారాల్లో స్థిరపడ్డారు పరిమళ డిగ్రీ సెకండియర్ చదువుతోంది. పరిమళను ఇంకా చదివించాలని అందరికీ ఉంది.

మరో సంవత్సరం గడిచింది

పరిమళ డిగ్రీ పూర్తయింది

మరో సంవత్సరం

కాలం తెచ్చిన మార్పులు మనిషిపై ఎంత ప్రభావితం చూపిస్తాయో రాఘవయ్య తెలుసుకునే సరికి కొడుకులు ఎవరూ అందనంత దూరంలో ఉన్నారు.

పరిమళ పెళ్ళి గురించి ఆరునెలల నుండి అప్పుడప్పుడు గుర్తు చేయడం జ్ఞాపకం రాగానే సుందరం, తండ్రి ఆలో , నుండి మరి కొంచెం ముందుకు వెళ్ళాడు

నెలనెలా ఎంతో కొంత డబ్బు పంపిస్తుంటే వాటిని తండ్రి దాస్తున్నాడని ఊహించుకున్న కొడుకులు అసలు విషయం తెలుసుకుని కొయ్యబారిపోయారు ఇంతకాలం గ్రహించలేనందుకు తలలు వంచారు

తమ చదువులకు తండ్రి చేసిన అప్పులు... వాటికింకా నెలనెలా వడ్డీలు కడుతున్నాడన్న నిజం తెలిసింతర్వాత ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు

సుందరం ఆలోచనలు పరిపరి విధాలుగా సాగుతున్నాయి

పరిమళ పెళ్ళి తండ్రి అనుకున్న రీతిలో జరగాలంటే కొడుకులుగా తామంతా ముందు ఉండాలి

అయితే తమంతా ఏ స్థితిలో ఉన్నాం?

* * *


"నెల నెలా నలుగురు కొడుకులూ పంపిస్తున్నారు కదా వాటిని బ్యాంకులో వేసినా పెళ్ళి ఖర్చులకు సరిపోయేవి మీ వంతు మీరు ఎలాగూ పంపిస్తున్నారు .. ఇంకా ఏం ఇస్తారు?"


లావణ్య మాటలకు మండిపడ్డాడు విశ్వం.

"మేము పంపిన డబ్బు నాన్న ఏం దూబరా చెయ్యడంలేదు వడ్డీలు కడుతున్నారు. అది తెలుసుకోకుండా, వెనుకా ముందు ఆలోచించకుండా ఖర్చులు పెట్టి ఈ రోజు చెల్లెలు పెళ్ళికి వెయ్యి రూపాయలయినా పొదుపు చేయలేక పోయాను."

"అంటే మీ జీతమంతా ఈ సంసారంలో నేను ఒక్కదాన్నే తినేస్తున్నానంటారా" కయ్యిమంటూ లేచింది లావణ్య

మద్రాసు నగరంలో ఖరీదైన అద్దె ఇంటిలో, టి. వి, ఫ్రిజ్‌ల మధ్య తనెంత దూబరా ఖర్చులకు





లో నయ్యాడు అప్పుడు తెలుసుకున్నాడు విశ్వం

* * *

"ఏమిటి ఆలోచిస్తున్నారు? మీ అన్నయ్యలతో మాట్లాడండి నలుగురన్న దమ్ములుండీ ఒక్కగా నొక్క చెల్లెలు పెళ్ళి చేయ్యక పోతే మీ రెంత సంపాదించినా ఏం లాభం మీ స్తోమతకు తగ్గట్టుగా ఎంతో కొంత సహాయం చేయండి"

సుమిత్ర మాటలకు ఆలోచనలో పడ్డాడు రామం

హైదరాబాదు సిటీ బస్సుల ఛార్జీలకు మాత్రమే నెలకు డబ్బులు దాచుకుంటున్న రామం, చెల్లెలు పెళ్ళికి ఏమైనా దాచాడా అని వేరే చెప్పనక్కరలేదు.

* * *

మూగ్గురన్న దమ్ములూ రాసిన లెటర్లు భద్రం చేతిలో ఉన్నాయి. ఉద్యోగం వచ్చి మూడేళ్ళయింది పెళ్ళయి రెండేళ్ళయింది కాస్ట్ ఆఫ్ లివింగ్ రోజు రోజుకూ అధికమవుతున్న విశాఖపట్నంలో గుమాస్తాగా జీతం వెలగ బెడుతున్న భద్రం నాన్నకు నెల నెలా పంపించే డబ్బు తప్ప ఒక్క రూపాయి-కూడా వెనకేయలేకపోయాడు

"లలితా నీ నగలు కొన్ని తాకట్టు పెడతాను" నెమ్మదిగా అన్నాడు భద్రం

"సరి సరి . మీరు తాకట్టు పెడితే విడిపించినట్టే. మీకు వచ్చే జీతంతో నగలు ఎలాగూ కొనలేరు ఇవన్నీ నా పిల్లలకు ఉండనివ్వండి మీ చెల్లెలు పెళ్ళికి అప్పు చేస్తారో, మిమ్మల్ని మీరే తాకట్టు పెట్టుకుంటారో నాకు తెలియదు కానీ నా నగలు మాత్రం ససేమిరా ఇవ్వను"

ఖచ్చితంగా చెప్పేసింది లలిత

భద్రం మాట్లాడలేదు

* * *

పరిమళను చూడ్డానికి వస్తున్నారని, ఆ సమయంలో రండని నలుగురుకూ లెటర్లు రాసాడు రాఘవయ్య. కోడళ్ళు వచ్చి పరిమళను అందంగా ముస్తాబుచేసి, ఈ కార్యక్రమం అంతా వాళ్ళ చేతుల మీదుగా జరిపిస్తారని లీలగా ఊహించాడు.

ఈ రోజు వరకూ ఎవరి దగ్గర నుండీ జవాబు కూడా రాలేదు.

పరిమళ బాధపడుతుందేమోనని తన బాధను పైకి కనిపించనీయకుండా గుండెల్లో అణచుకున్నాడు

ఉదయం నుండీ తండ్రి హడావిడిగా బజారునుండి ఇంటికి, ఇంటి నుండి బజారుకు ఒక్కడే అలా తిరుగుతుంటే చూస్తున్న పరిమళకు దుఃఖం ఆగిందికాదు అన్నయ్యల మీద కోపం, అసహ్యం ఒక్కసారిగా కలిగాయి

"ఏంటమ్మా. అలా దిగులుగా ఉన్నావు ఎవరూ రాలేదనా నేనింకా బ్రతికే ఉన్నానమ్మా"

తల్లిలా లాలించి గుండెల కత్తుకున్నాడు.

పరిమళ స్నానంచేసి కొత్త చీర కట్టుకుంది

ప్రక్కింటివాళ్లను పిలుస్తానని పరిమళ అన్నప్పుడు రాఘవయ్య వారించాడు.

"వద్దమ్మా .. కొడుకులూ, కోడళ్ళూ రాలేదని వాళ్ళు సూటి పోటి మాటలు విసురుతారు వాళ్ల దృష్టిలో మనం చెడ్డగా పడడం నాకిష్టంలేదు"

అనుకున్న టైముకు వాళ్ళు వచ్చారు

పరిమళను చూసిన అబ్బాయి కళ్ళలో వెలుగు-రేఖలు విచ్చుకున్నాయి అక్కడికక్కడే తన అభి-ప్రాయం చెప్పేసాడు.

అబ్బాయి ఎం కాం పాసయ్యాడు బ్యాంకులో ఉద్యోగం .

వాళ్ళు వెళ్ళే ముందు ఫిగర్ చెప్పారు ఇష్టపడితే ఈ రోజే తాంబూలాలు తీసుకుని ఖాయం చేద్దామన్నారు.

ఇరవై వేలు.

ఆలోచించాడు రాఘవయ్య.

నలుగురు కొడుకులు ఏ మాత్రం సర్దినా ఇరవై వేలు అంత పెద్ద మొత్తమేమీకాదు.

ఇలా అనుకున్న రాఘవయ్య వాళ్ళకు తన అంగీ-కారం చెప్పి అప్పటి కప్పుడే తాంబూలాలు కార్య-క్రమం పూర్తిచేసి సంబంధం ఖాయం చేసాడు

* * *

సంబంధం ఖాయం చేసినట్టు కొడుకులకు లెటర్స్ రాసాడు రాఘవయ్య. ఉత్తరాలు అందిన వారం రోజులకు నలుగురూ వచ్చారు.

కొడుకులు వచ్చారు వాళ్ల డబ్బు తీసుకొచ్చారు కూతురు పెళ్ళి వైభవంగా జరుగుతుంది ఇలా ఎన్నెన్నో ఆలోచనలు రాఘవయ్యకు.

సంబంధం గురించి వివరంగా చెప్పాడు

అంతా విన్న తర్వాత ముందుగా విశ్వం అడిగాడు

పెళ్ళికి మొత్తం ఎంతవుతుందని తండ్రి చెప్పింది విని నలుగురూ ముఖాలు చూసుకున్నారు

"ఈ పెళ్ళి జరిగిపోతే నేను నిశ్చింతగా ఎక్కడైనా కాలం గడిపేస్తాను నలుగు రన్నదమ్ములూ చెల్లెలు పెళ్ళి అందంగా జరిపించారన్న తృప్తి మీకు మిగులుతుంది"

అంతా సవ్యంగా జరిగింపోతుందన్న ఆనందం రాఘవయ్యది

కొడుకులెవరూ మాట్లాడక పోవడం గమనించి తన ధోరణిని ఆపి వాళ్ళ వైపు చూసాడు

సుందరం నెమ్మదిగా అసలు విషయంలోకి వచ్చాడు

"నాన్నగారూ మా ఖర్చులకు పోనూ నెలనెలా ఎంతో కొంత పంపిస్తున్నాం ఆ డబ్బు మీరు దాస్తున్నారని, చెల్లెలు పెళ్ళికి సరిపోతుందని లీలగా ఊహించాం అయితే అసలు విషయం తెలుసుకోలేక పోయాము ఇప్పుడు మీరు చెల్లెలు పెళ్ళి గురించి డబ్బు కోసం రాయగానే ఒక్కసారిగా మేము ఆలోచనలో పడ్డాం కానీ ఇంతవరకూ ఒక్కరూ ఒక్క పైసా కూడా వెనకేయలేక పోయాం ఈ సమయంలో అందరం అప్పు చేయడం తప్ప మరో గత్యంతరం లేని నిస్సహాయ స్థితిలో ఉన్నాం ఇప్పుడిప్పుడే సంసారాల్లో నిలదొక్కుకుంటున్న మేము అప్పు చేయడానికి భయపడుతున్నాం అప్పులు చేసి ఇంతవరకూ వాటి నుంచి విముక్తి పొందని మీలాంటి అనుభవజ్ఞులను చూస్తుంటే, అవంటేనే మాకు భయం వేస్తుంది."

సుందరయ్య మాటల్లోని ఉద్దేశ్యం నెమ్మదిగా అర్థమవుతుంటే రాఘవయ్య కొడుకులను చిత్రంగా చూసాడు.

మీరు మరోసారి ఆలోచించండి ఇంకో రెండు సంవత్సరాలు ఆగితే

## సంక్రాంతీ !

సంతోషంతో వచ్చిన
ఓ సంక్రాంతీ!
నువ్వు దిగ్భ్రాంతితో
నిలబడి పోయావా?
పువ్వులతో
చిరునవ్వులతో
ఎవ్వరూ నీకు స్వాగతం
పలకడం లేదనీ
ఎర్ర తివాచీని
పరవడం లేదనీ
బిక్క మొహంతో
దిక్కులు చూస్తున్నావా?
నీ పండుక్కు ఖర్చు పెట్టేదంతా
ఒట్టి దండుగ అనే నిర్ణయానికొచ్చాడు ఇంటి ఆసామీ!
అపరాల ధరవరలు
గూబ గుయ్యిమనిపిస్తుంటే
అప్పచ్చులు మరిచి చాలా కాలమయింది!
బియ్యంకోసం. నూనెకోసం.
కిరోసిన్ కోసం
క్యూలలో నిలబడి
ప్రాణాలు విసుగెత్తిన జనాలు
నిన్నేమని ఆహ్వానిస్తారు?
దిగ్భ్రాంతితో నిలబడ్డ
ఓ సంక్రాంతీ!

—కొడిమెల శ్రీరామమూర్తి

## సంబరాల సంక్రాంతి!

తూరుపు తెల్లవారక మునుపె
లోకాల వెల్గులు వెద జల్లగ
మంచు గుండెల చీల్చుచు
భోగి మంటలు పై కెగయుంగ

'హరిలో రంగ హరి' – యనుచు
నిదురించు జగమ్మును మేల్కొలుపగ
అక్షయ పాత్రను చేతబూని
రమణి ముగ్గుల గుమ్మలు
గొబ్బెమ్మ పాట లందుకొనంగ

పాడి పంటలు నిండిన పల్లె
సీమల యిండ్ల బావ మరదళ్లు
సరసాల సరదాలఁదేలుచుండ
రైతు తండ్రుల డెంద మానంద ముప్పొంగ

పిన్న పెద్దల తారతమ్యమ్ము లేక
యెల్లర నొకటిగా చేయు
సంకురాతిరి సంబరాలు
ఎన్నగా శక్యంబె ఏరికైన?
సాతాను జియ్యరు బయల్వెరలంగ

'అయ్యవారికి దండాలు' – సలుపుచు
పట్టు శాలువ మూపున మెఱయుచుండ
వీధి వీధుల బస వన్నలు
విరివిగా నూరేగ నరయుంగ

ఇండ్ల వాకిండ్ల రతనాల
రంగ వల్లికలు తీరిచి దిద్ది

—జయంతి

విశ్వం మాటలు పూర్తవకుండానే రాఘవయ్య అడ్డుపడ్డాడు

"నోర్ముయ్యరా డిగ్రీ పూర్తయి సంవత్సరం నుండి ఇంట్లో కూర్చుంది పెళ్ళి చేసి అత్తవారింటికి వెళ్ళే వయసు కాదంటారా... మీకు డబ్బు సర్దుబాటు చేయడం కుదరదని ఇంకా రెండేళ్ళు ఆగమంటారా. ఆ మాట అనడానికి మీకు బుద్ధుందా.. ఏది ఏమైనా సరే ఖాయం చేసిన సంబంధం .. వచ్చే నెల్లో ముహూర్తాలున్నాయి జరిగి తీరాల్సిందే."

రాఘవయ్య తన నిర్ణయం తిరుగు లేదని అంత ఖచ్చితంగా చెప్పగానే నలుగురు కొడుకులూ ఆలోచించారు రామం ఏదో చెప్పబోయి మిగిలిన ముగ్గురునీ చూసాడు. వాళ్ళు తలలూపారు. ఇదంతా చూస్తున్న రాఘవయ్యకు వీళ్ళంతా ముందుగా మాట్లాడుకుని ఒక పథకం ప్రకారం వచ్చారా.. అనిపించింది అది నిజమేనని అంత వరకూ రాఘవయ్యకు తెలియదు.

"నాన్నగారూ .. మీరు తీర్చవలసిన అప్పు ఇంకా ఎంత ఉంది?" నెమ్మదిగా అడిగాడు రామం

"ఇంకా ఎనిమిది వేలున్నాయి."

చాలాసేపటి వరకూ ఎవరూ మాట్లాడలేదు.

రామం అసలు విషయాన్ని కదపడం మొదలుపెట్టాడు

నాన్నగారూ.. పరిమళ పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళి పోతే మీరొక్కరే ఎలాగూ ఇక్కడ ఉండలేరు మా నలుగురిలో ఎవరి దగ్గరికయినా రావాల్సిందే కదా అదీగాక తండ్రిగా మీరు కొడుకులకు ఇవ్వవలసినా ఆస్తి వాటాల గురించి ఆలోచించండి అవి మీరిస్తే చెల్లెలు పెళ్ళికి వాటిని మేమిస్తాం. మీరు మాకు ఆస్తి ఇచ్చినట్లుంటుంది. చెల్లెలు పెళ్లి జరిగిపోతుంది

రాఘవయ్యకు అర్థం కాలేదు

ఆస్తి .. ఆస్తిలో వాటాలు ...

# కొయ్య బొమ్మలు

అసలు ఆస్తంటూ ఏముంది కొడుకులకివ్వడానికి?

అదే అడిగాడు రాఘవయ్య.

భద్రం తల వంచుకునే ఆ ఆస్తి ఏమిటో చెప్పాడు.


కొయ్యబారిపోయాడు రాఘవయ్య.

ఆ సమయంలో తండ్రి గుండెలు ఎంతగా రోదించాయో ఆ కొడుకులకేం తెలుసు. కళ్ళలోంచి రాలిన కన్నీటి చుక్కలు గుండె కార్చిన రక్తపు చుక్కల వాళ్ళకు తెలుసా...

స్నేహితురాలింటికని బయటకు వెళ్ళి అప్పుడే లోపలకు వచ్చిన పరిమళకు తెలియదు జరిగిన భాగోతమంతా.

## పుష్పాల ముగ్గు

కుమారి పి. విజయభారతి



పరిమళ రావడంతో అందరూ మామూలు స్థితికి వచ్చారు

ఏ విషయమూ పెళ్ళయ్యే వరకు పరిమళకు తెలియకూడదని అందరూ అనుకున్నారు

* * *

పరిమళ పెళ్ళి వైభవంగా జరిగిపోయింది.

అన్నయ్యలు .. వదినలు చేస్తున్న హడావిడికి పరిమళ వీళ్ళు ఎంత మంచి వాళ్ళు .. అనుకుంది

రాఘవయ్య మాత్రం నిర్లిప్తంగా ఉన్నాడు.

పరిమళ అత్తవారింటికి వెళుతున్నప్పుడు మాత్రం రాఘవయ్య దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు కూతురును గుండెలకత్తుకుని "తల్లీ . నిన్ను మళ్ళీ చూస్తానా " అని పసి పిల్ల వాడిలా ఏడ్చేసాడు

పరిమళ కూడా దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది

* * *

పరిమళ అత్తవారింటికి వెళ్ళిపోయింది

కొడుకులు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు

రాఘవయ్య శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు

ఇంతలో ఇద్దరు వ్యక్తులు రాఘవయ్య దగ్గరకు వచ్చారు. వారు వచ్చిన పని చెప్పారు

నలుగురు కొడుకులు తలల వంచారు

తండ్రి ముఖంలోకి చూడ్డానికి వాళ్ళకు ధైర్యం చాలడం లేదు

రాఘవయ్య ఆ వచ్చిన వ్యక్తుల చేతుల్లోని కాగితాలను తీసుకుని సంతకం పెట్టి ఇల్లంతా ఒకసారి కలయచూసి కొడుకులను చూసి. భుజాన కండువాను సరి చేసుకుని రెండడుగులు వేసాడు

"నాన్నగారూ.... మీరు మాతో పాటు రావాలి .. మా దగ్గరే ఉండాలి" సుందరం మాటలకు వెనక్కు తిరిగాడు రాఘవయ్య

'సుందరం నేను ఎవరిని? మీతో ఎందుకు ఉండాలి? చిన్నప్పుడే తల్లి దండ్రులను పోగొట్టు-కుని ఓ మంచి మనిషి ఆదరణ, ఆప్యాయతల వలన పెరిగాను ఆ మంచి మనిషికున్న బంగారం లాంటి అమ్మాయి అన్నపూర్ణ నన్ను ఓ మనిషిగా తీర్చి దిద్దేందుకు తన మనసునిచ్చి నా మనసులోని మమతగా వెలుగొందాలని కలలు కని ప్రేమించింది ఆ మంచి మనిషి ఎవరో తెలుసా అన్నపూర్ణ తండ్రి అన్నపూర్ణ మీ అమ్మ నన్ను చదివించి, ఉద్యోగస్తుణ్ణి చేసి ఇంటల్లుడిగా స్వీకరించాడు. ఎక్కడో పుట్టి ఏ దిక్కుమాలిన చావో చావల్సిన-వాడిని ఉన్నత శిఖరం పైకి ఎక్కాను. నాది అనుకునేవి నాకు దక్కాయి ఆ ఇంటిలో మా సంసారం మొద-లయింది నాలుగు గదులు, వంటిల్లూ వరండా ఇంతెందుకు మనకు అంటే మనకు నలుగు-రబ్బాయిలు పుడితే ఆ నలుగురూ ఆ గదుల్లో పిల్లా పాపలతో తిరగుతూంటే అప్పుడు మనకిది స్వర్గంలా ఉంటుంది" అనేది మీ అమ్మ ఆ స్వర్గం చూడ-కుండానే పై స్వర్గంకు వెళ్ళిపోయింది

మీ అమ్మ కలలు కన్న స్వర్గాన్ని కళ్లారా చూడ్డానికి నేను బ్రతికున్నాను అందుకే స్వర్గంలాంటి ఈ ఇంటిని భద్రంగా చూసుకుంటూ వస్తున్నాను.

మీ చదువులకు ఎంతో అప్పు చేసాను ఈ విషయాలేవీ మీకు తెలియకూడదనుకున్నాను మిమ్మల్ని చదివించడం నా బాధ్యత. కానీ మీరీ రోజు ఒక్కగానొక్క చెల్లెలు పెళ్ళికి అప్పు చేయడానికి మీరు భయపడి తప్పించుకున్నారు

ఆస్తి పంచమన్నారు .

ఈ ఇల్లే ఆస్తి దాన్ని అమ్మి మీ వాటాల డబ్బు తమ వంతు పెళ్ళి ఖర్చులకు సరిపెట్టుకోమన్నారు మిగిలిన డబ్బుతో అప్పులు తీర్చెయ్యమన్నారు.

ఇలా జరుగుతుందని, ఈ స్వర్గంలో మీరంతా పిల్లా పాపలతో తిరుగుతారని భ్రమ పడి ఆశలు పెంచుకుని బ్రతుకుతున్నందుకు మీరిలా శిక్షిస్తారని ముందుగా ఊహించలేకపోయాను అందుకే ఈ ఇంటి మీద ఒక్క అప్పు కూడా చేయలేదు.

ఒక్కగానొక్క కూతురు పెళ్ళికి, ఎంతో ఉన్నతంగా ఊహించుకున్న కొడుకులు ఆలోచనలకు తల వంచి, తండ్రిగా మీకివ్వవలసిన ఈ చివరి ఆస్తిని ఇలా అమ్మి రోడ్డు మీద నిలబడ్డాను

రోడ్డు మీద నిలబడి అమ్మా ఆకలి అని అరిచే నా పుట్టుక జ్ఞాపకం వస్తుంది. ఆ రోజులు నా జీవితంలో మరి రావని, నాకు నలుగురు కొడుకు-లున్నారని గర్వించాను కానీ ఎవరికి ఎవరు? చివరికి ఎవరు? ఈ ప్రపంచంలోకి ఎలా ఒంటరిగా అడుగు-పెట్టానో, అలాగే ఏకాకిగా శూన్యంలోకి వెళ్ళిపోతాను . తర తరాలుగా వస్తున్న పెద్దలు నానుడి ఇది మధ్య మీరు వచ్చారు వచ్చినందుకు నా బాధ్యత సక్ర-






మంగా నిర్వర్తించాను. నా పని అయిపోయింది.

కొడుకులుగా మీ బాధ్యత ఏమిటో మీకు తెలుసా. ఇంత జరిగింతర్వాత అది మికెందుకు గుర్తుకు వస్తుంది ఎందుకు గుర్తుండాలి?

ఒంటరిగా ఈ స్వర్గంలోకి అడుగుపెట్టాను ఒంటరిగా బయటకు వెళ్ళిపోతున్నాను ఎక్కడ నుండి వచ్చానో అక్కడకు.

రాఘవయ్య మీ తండ్రి కాడని బ్రతకండి .

మీ విధి నిర్వహణకై మీరు పుట్టారని భావించి మీ బ్రతుకు గడపండి

ఈ ఇల్లు, ఈ తండ్రి మీకు అవసరం లేకపోయినా ఓ చెల్లెలు మీకుందని గుర్తుంచుకోండి"

అని రాఘవయ్య కొడుకులు చూస్తుండగానే గబ గబ బయటకు వెళ్ళిపోయాడు . కనమరుగయ్యాడు

కొడుకులు ..

కొయ్య బొమ్మలు. .

'గుండె లేని రాతి బండలు . అలా చూస్తుండి-పోయారు